


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM www.suryaa.com

మంగళవారం

04-02-2025

పేజీలు: 02


# మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద తీవ్ర ఉద్రిక్తత




మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. వీఆర్ఏలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏ జేఏసీ మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు పెద్ద ఎత్తున మినిస్టర్ క్వార్టర్ వద్దకు చేరుకొని ముట్టడికి ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో వీఆర్ఏలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు, వీఆర్ఏలను మినిస్టర్ క్వార్టర్స్ దగ్గరకు వెళ్లనివ్వకపోవడంతో వారు రోడ్డుపై బైఠాయించి ఆందోళన కు దిగారు. దీంతో మినిస్టర్ క్వార్టర్స్ మెయిన్ రోడ్డు లో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ ను క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్ఏలు 'వీ వాంట్ జస్టిస్' అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, 81, 85 జీవోల ప్రకారం వారసులకు ఉద్యోగాల ప్రకటన చేయాలని పలు డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. అంతేగాక తమని విధుల్లోకి తీసుకోకపోగా.. తమ గోడు వెల్లబోసుకునేందుకు మంత్రులను కలవకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. జీవో ఇచ్చి విధుల్లోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను విధుల్లోకి తీసుకోవాలని వీఆర్ఏలు డిమాండ్ చేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం వీఆర్ఏల వారసులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ తో వీఆర్ఏ జేఏసీ ఆద్వర్యంలో మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో వీఆర్ఏల దీర్ఘకాలిక పోరాటం తర్వాత వీఆర్ఏ జేఏసీతో చర్చలు జరిపి ప్రభుత్వం 81, 85 జీవోలను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20, 555 మంది వీఆర్ఏల్లో వారి విద్యార్హతల ప్రకారం ఆయా శాఖల్లో 16, 758 మందిని ప్రభుత్వం సర్ధుబాటు చేసిందని, మిగిలిన 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా కాలయాపన చేసిందని వివరించారు. ఉద్యోగం రాక వీఆర్ఏల వారసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మానసిక ఒత్తిడితో 265 మంది మరణించారని, అయినా ప్రభుత్వం ఎలాంటి చలనం రాలేదని వాపోయారు. ఇక ఖాళీగా ఉన్న 3,797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి, ప్రభుత్వం తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ.. వీఆర్ఏ జేఏసీ ప్రకటన విడుదల చేసింది.

## మరో పెళ్లి చేసుకున్న భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య

ప్రేయసితో సహజీవనం.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య.. దీంతో_ _ _ఇద్దరు మహిళలు దారుణంగా కొట్టుకున్నారు. ఈ సంఘటన ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ సంఘటన సత్తెనపల్లిలో జరిగింది.ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తెనపల్లి కి సంబంధించిన రెండేళ్ల క్రితం ఆకుల వాసు, నవ్యశ్రీకి పెద్దలు వివాహం చేశారు.అయితే_ _ _ వీణా గాయత్రి అనే బంధువుల అమ్మాయిని మరో పెళ్లి చేసుకున్నాడు వాసు. కొంతకాలం నవ్యశ్రీకి కనిపించకుండా తప్పించుకుని తిరిగారు వాసు, గాయత్రి. ఇక సత్తెనపల్లిలోని ఓ ఇంట్లో వాసు, గాయత్రి ఉన్నారని తెలుసుకుని బంధువులతో వెళ్లింది నవ్యశ్రీ. అనంతరం నవ్యశ్రీ, ఆమె బంధువులపై ఆకుల వాసు దాడి చేసింది. దీంతో_ _ _ఇద్దరు మహిళలు దారుణంగా కొట్టుకున్నారు. ఈ సంఘటన ఇప్పుడు వైరల్‌గా మారింది.

## రోడ్డు ప్రమాదంలో మహిళ ఎస్సై శ్వేత మృతి



జగిత్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ మహిళా ఎస్సై మృతి చెందారు. జగిత్యాల జిల్లా డీసీఆర్‌బీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొక్కుల శ్వేత గొల్లపల్లి వైపు నుంచి జగిత్యాల వస్తుండగా..చిల్వకోడూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్నద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి చెట్టును బలంగా ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఎస్సై శ్వేతతో పాటు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో వ్యక్తి ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జగిత్యాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించి కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మస్తాన్ సాయి కేసు.. డీజీపీ సమాధానం చెప్పాలి: కేటీఆర్

లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగ్ పోలీసులు మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. హార్డ్‌డిస్క్‌లో 200లకి పైగా అమ్మాయిల 'ప్రైవేట్' వీడియోలు చిత్రీకరించినట్టు అతడిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్ '(ట్విట్టర్) వేదికగా స్పందించారు. మస్తాన్ సాయి ఘటనపై తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## గంటలోనే అమ్ముడైన భారత్, పాక్ మ్యాచ్ టికెట్లు

ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈక్రమంలో భారత్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను సోమవారం ఆన్‌లైన్‌లో ఉంచారు. టీమ్‌ఇండియా ఆడే మ్యాచ్‌ల టికెట్లన్నీ హాట్‌కేకుల్లా నిమిషాల్లోనే అమ్ముడు పోయాయి. సాధారణ స్టాండ్ టికెట్ల ప్రారంభ ధర యూఏఈ దిర్హమ్‌లు 125 (సుమారు రూ.2,965)గా నిర్ణయించారు. భారత్, పాక్ మ్యాచ్ టికెట్ల కోసం ఆన్‌లైన్‌లో సుమారు 1,50,000 మంది పోటీపడినట్లు సమాచారం.

## కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు కేబినెట్ ఆమోదం

సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ అధ్వర్యంలోని సబ్ కమిటీ ఇచ్చిన కులగణన నివేదికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఏకసభ్య కమిషన్ అందజేసిన ఎస్సీ వర్గీకరణ నివేదికను ఆమోదించింది. ఈ రెండు నివేదికలపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నారు. కులగణనపై తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నారు. మ.2 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభం కానుంది.

## అద్భుత ఫీచర్లతో రైల్వే సూపర్ యాప్

రైళ్లకు సంబంధించిన అన్ని సేవలూ ఒకేచోట అందించే ఓ సూపర్ యాప్‌ను భారతీయ రైల్వే తాజాగా అందుబాటులోకి తెచ్చింది. 'స్వరైల్' పేరిట దీన్ని లాంచ్ చేసింది. అయితే ఇది టెస్టింగ్ దశలో ఉండడంతో ప్రస్తుతం పరిమిత సంఖ్యలో యూజర్లు మాత్రమే వాడేందుకు వీలుంటుంది. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మార్పులు, చేర్పులు చేసి ఈ యాప్‌ను త్వరలో అందుబాటులోకి తేనున్నారు.

## తిరుపతిలో వాగు దాటుతూ ఇద్దరు గల్లంతు


తిరుపతి జిల్లాలో వాగు దాటుతూ ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. చిట్టమూరు మండలం కొత్తగుంట వద్ద ఈ ఘటన జరిగింది. ఫెంగల్ తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కోట మండలం చెందిన మధు రెడ్డి , షారుక్ కొత్తగుంటలోని రొయ్యల వాగును దాటే క్రమంలో కొట్టుకుపోయారు.సమాచారం అందుకున్న చిట్టమురు పోలీసులు ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## పందిని చంపి పచ్చి మాంసం తిన్న నటుడు

పొరుగు రాష్ట్రం ఒడిశాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. గంజాం జిల్లాలో జరుగుతున్న ఓ నాటకంలో దయ్యం పాత్ర పోషించిన 45 ఏళ్ల నటుడు స్టేజ్‌పై బతికి ఉన్న పంది కడుపుని కత్తితో చీల్చి దాని మాంసాన్ని తిన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి సంచలనం సృష్టించడంతో నటుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై జంతు హింస, వన్యప్రాణి సంరక్షణ చట్టం ఉల్లంఘన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## భారతదేశంలో నంబర్1 బీర్ బ్రాండ్ ఏదో తెలుసా?

కింగ్‌ఫిషర్ ప్రీమియం బీర్ భారతదేశంలో నెం.1 బీర్ బ్రాండ్‌గా అవతరించింది. ఈ కింగ్‌ఫిషర్‌ను యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ తయారు చేసింది. భారతదేశంలో దీన్ని ఇష్టపడే వారు చాలా మంది ఉన్నారు. దీనిని 1978లో ప్రారంభించబడింది. దాదాపు 5 దశాబ్దాలు గడుస్తున్నా దీని క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇది ఇప్పటికీ చాలామంది మందుబాబుల ఫేవరెట్ డ్రింక్‌గా నిలుస్తోంది. ఈ బీర్ ఇప్పుడు భారతదేశం కాకుండా 60 కంటే ఎక్కువ దేశాల్లో అమ్ముడవుతోంది.






## మెజారిటీ లేక కుట్రలకు పాల్పడుతున్నారు

తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి పాతరేసింది అని వైసీపీనేతలు ఆరోపిస్తున్నారు. వారు మాట్లాడుతూ... మున్సిపాలిటీల్లో మెజారిటీ లేకపోయినాసరే అధికార దుర్వినియోగంతో గద్దెనెక్కాలని దౌర్జన్యాలు, దాడులతో టీడీపీ దిగజారుడు రాజకీయాలకు తెరతీసింది. డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం తిరుపతి నగరం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. బెదిరింపులు, దాడులు, కిడ్నాప్‌ల మధ్య కోరం లేక ఎన్నిక నేటికి (మంగళవారం) వాయిదా పడింది. కూటమి నాయకులకు ఎలాంటి మెజారిటీ లేకపోవడంతో కుట్రలకు పాల్పడుతున్నారు. ఎక్స్ అఫిషియో హోదాలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం వైయస్ఆర్‌సీపీ తరపున ఓటు హక్కు వినియోగించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంను టీడీపీ నేతలు.. అర్ధరాత్రి కిడ్నాప్ చేశారు. ఈ విషయంపై పోలీసులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

## అధికారులపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. పేదల ఇళ్లు కూల్చుతామంటే ఊరుకోనన్నారు. తనకు ఎలాంటి నోటీసులూ రాలేదని చెప్పారాయన.అధికారుల విషయంలో కాంప్రమైజ్ అవ్వనని దానం తేల్చిచెప్పారు. వైఎస్ హయాంలో కూడా తాను కాంప్రమైజ్ అవ్వలేదన్నారు. తనపై 173 కేసులున్నాయి.. పోతే జైలుకు పోతా అని దానం అన్నారు. తన ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయని చెప్పారు. ఎవరి అభిమానం వాళ్లది ఇష్టమైన నేతల ఫొటోలు ఉంటే తప్పేంటని ప్రశ్నించారు దానం నాగేందర్.దానం నాగేందర్ హైడ్రా విషయంలో తొలి నుంచి అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల తాను చెప్పినా కూడా ఆపకుండా కూల్చివేయడంపై ఆయన అధికారులపై ఆగ్రహంతో ఉన్నారు. కూల్చివేతల విషయంలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్. పేదలను ఇబ్బంది పెట్టేలా వారి వ్యవహారం ఉందన్నారు. కూల్చివేతలు చేపట్టాలని భావిస్తే ముందు ఓల్డ్ సిటీ నుంచే మొదలుపెట్టాలని ఇటీవల ఓ మీడియాతో మాట్లాడుతూ అధికారులకు సవాల్ విసిరారు. ఈ అంశంలో తమకు నిద్రలేకుండా పోయిందన్నారు.కొందరు అధికారులు తామే సుప్రీం అన్నట్టుగా వ్యవమరిస్తున్నారని ఆరోపించారు దానం నాగేందర్. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తే ప్రభుత్వాలు నిలబడవన్నారు. అధికారులు ప్రభుత్వం కంట్రోల్‌లో ఉండాలని.. ప్రభుత్వ నిర్ణయాలకు తగ్గట్టుగా నడుచుకోవాలని అభిప్రాయపడ్డారు.



## మృణాల్ ఠాకూర్ హాట్ లుక్స్

టాలీవుడ్ ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. తెలుగులో సీతారామం సినిమాతో ఎంట్రీ ఇచ్చి సినీ అభిమానుల గుండెల్లో అభిమాన్ని పొందింది. ఈమె ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే బ్లాక్ బాస్టర్ హిట్ టాక్ ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కేవలం మొదటి సినిమాతోనే స్టార్ ఇమేజ్ ను అందుకుంది. ప్రస్తుతం తెలుగు టాప్ హీరోయిన్ల లిస్ట్ ఈమె కూడా ఒకరు. గతంలో విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ మూవీ చేసింది. అది యావరేజ్ టాక్ అందుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న మూవీ ఆమె లైఫ్ లో బిగ్గెస్ట్ హిట్ టాక్ ను సొంతం చేసుకుంది. అలాగే బాలీవుడ్ కూడా ఎంట్రీ ఇచ్చింది.. అక్కడ కూడా సక్సెస్ అయ్యింది.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




# 5న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 5న (బుధవారం) ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ''బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ( ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఢిల్లీ బయల్దేరుతారు'' అని సదరు సీనియర్ పోలీసు అధికారి వెల్లడించినట్లు ఆ కథనాల సమాచారం. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉండనున్నారట.



# తండేల్ బుకింగ్స్ ఓపెన్..

అక్కినేని యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అక్కినేని నాగ చైతన్య హీరోగా సాయి పల్లవి హీరోయిన్ గా దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన భారీ చిత్రం ''తండేల్'' కోసం అందరికీ తెలిసిందే. మరి చైతు కెరీర్లో భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ సినిమా కోసం అక్కినేని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుండగా మేకర్స్ కూడా సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. అయితే ఈ సినిమా బుకింగ్స్ కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఇపుడు బుక్ మై షోలో తండేల్ బుకింగ్స్ ఓపెన్ చేసేసారు. ఆల్రెడీ నైజాంలో బుకింగ్స్ ఓపెన్ చేయగా వీటికి మంచి రెస్పాన్స్ వస్తుంది. మరి ఇప్పుడు వరకు బుక్ మై షోలో 20 వేలకి పైగా టికెట్స్ అమ్ముడుపోగా ఈ సినిమా బుక్ మై షోలో లక్ష 50 వేలకి పైగా ఇంట్రెస్ట్స్ తో ట్రెండింగ్ లో కూడా కొనసాగుతుంది. మొత్తానికి అయితే తండేల్ సినిమా మంచి ఓపెనింగ్స్ కి రంగం సిద్ధం చేసుకుంటుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా ఈ ఫిబ్రవరి 7న పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ కి సిద్ధం అవుతుంది.

# భారతీయులను వెనక్కి పంపుతున్న అమెరికా

అమెరికాకు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక_ _ _ ఇండియాకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అయితే_ _ _ తాజాగా ఇండియాకు మరో షాక్ తగిలింది. భారతీయులను వెనక్కి పంపుతోంది అమెరికా. అమెరికా నుంచి భారత్‌కు అక్రమవలసదారుల విమానం వచ్చింది. సీ-17 మిలటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో భారతీయులను వెనక్కి పంపుతోంది అమెరికా.మొత్తం 205 మందితో టెక్సాస్ నుంచి బయలుదేరింది విమానం. సుమారు 18 వేల మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్టు గుర్తించారు. డిపోర్టేషన్ ప్రక్రియ ద్వారా వరుసగా అందరినీ వెనక్కి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్రమంగా నివసించేవారి విషయంలో అమెరికాకు సహకరిస్తోందట భారత ప్రభుత్వం. ఈ తరుణంలోనే_ _ _ అమెరికా నుంచి భారత్‌కు అక్రమవలసదారుల విమానం వచ్చింది.



# చిరు X సందీప్



మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఇపుడు సాలిడ్ లైనప్ ని సెట్ చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే మెగాస్టార్ చిరంజీవికి ఉన్న కల్ట్ ఫ్యాన్స్ లో పాన్ ఇండియా సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ కూడా ఒకరు. చిరంజీవిని అడ్మైర్ చేసే సందీప్ రెడ్డి వంగ తన అభిమాన హీరో విషయంలో ఎన్నోసార్లు తన ప్రేమని వ్యక్తం చేసాడు. అయితే రీసెంట్ గా తన నుంచి ఒక్క పోస్ట్ మాత్రం మొత్తం సోషల్ మీడియా సహా సినీ వర్గాల్లో కూడా ట్రెండింగ్ గా మారిపోయింది. తమ భద్రకాళి సినిమా ఆఫీస్ నుంచి షేర్ చేసుకున్న పిక్ లో మెగాస్టార్ చిరంజీవి తాలూకా మాస్ ఫ్రేమ్ దెబ్బతో సోషల్ మీడియాలో ఫైర్ మొదలైంది. మరి మెగాస్టార్ చిరంజీవి ''ఆరాధన'' సినిమా నుంచి ఒక సీన్ లో ఫ్రేమ్ ను సందీప్ వంగ కట్ చేసి ఫ్రేమ్ చేయించుకోవడం అనేది ఇతర మెగా అభిమానులని సైతం ఆశ్చర్యపోయేలా చేసింది.

# భద్రాచలం రామాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



భద్రాచలం రామాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సీతా లక్ష్మణ సమేత శ్రీ రామచంద్ర స్వామిని బంగారు కవచంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై తిరువీధులలో దర్శనమిచ్చారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామివారిని తిరువీధులలో అర్చకులు ఊరేగించనున్నారు. స్వామివారి దర్శనానికి భక్తులు గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి తరలివస్తున్నారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది.

# ఉద్యోగులకు శుభవార్త చెప్పిన ఈపీఎఫ్

ఉద్యోగులకు ఈపీఎఫ్ శుభవార్త చెప్పింది. ఈపీఎఫ్‌వో ఆటో క్లెయిమ్ సెటిల్‌మెంట్ సదుపాయం పరిమితిని రూ.50వేల నుంచి రూ.1 లక్షకు పెంచింది. ఇక్కడ మరో విశేషమేమిటంటే.. ఇల్లు కట్టుకోవడానికి, పెళ్లి పనుల కోసం అడ్వాన్స్ తీసుకునేవారిపై కూడా ఈ సదుపాయం ఇప్పుడు వర్తించనుంది. దీంతో 27.74 కోట్ల మంది ఉద్యోగులు దీని ద్వారా ప్రయోజనం పొందనున్నారు.



# శ్రీకాకుళంలో పెరుగుతున్న కేన్సర్ బాధితులు

శ్రీకాకుళం జిల్లాలో కేన్సర్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తోంది. కేన్సర్ నివారణ కోసం ప్రభుత్వం.. 'కేన్సర్ స్క్రీనింగ్ శిక్షణ' పేరిట 18 ఏళ్లు దాటినవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తోంది. గతేడాది నవంబరు 14 నుంచి జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో సుమారు 18,20,000 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లావ్యాప్తంగా 84 పీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రి, సీహెచ్‌సీల పరిధిలో ఇప్పటివరకు సుమారు 3 లక్షలు మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఇందులో 3,151 మందికి కేన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు క్షేత్రస్థాయి పరీక్షల్లో వైద్యసిబ్బంది తేల్చారు. కేన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతుండడంతో జిల్లావాసుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనే అధికంగా కేన్సర్ లక్షణాలు బయటపడుతున్నాయి. కవిటి మండలం మాణిక్యపురం పీహెచ్‌సీ పరిధిలో 128 మందికి నోటి కేన్సర్, 16 మందికి రొమ్ము కేన్సర్, 21 మందికి సర్వైకల్ కేన్సర్ ఉన్నట్టు తేలింది. ఆమదావలస మండలం పురుషోత్తపురం పీహెచ్‌సీ పరిధిలో 26 మందికి నోటి కేన్సర్, 27 మందికి రొమ్ము, 16 మందికి సర్వైకల్ కేన్సర్ లక్షణాలు ఉన్నాయి.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

హమ్మయ్య బంగారం ధరలు తగ్గాయి అని అనుకునే లోపే మళ్లీ షాకిచ్చాయి. ఆకాశమే హద్దుగా ధరలు పెరిగిపోతున్నాయి. పసిడి ప్రియులకు ఊహించని షాకిస్తున్నాయి గోల్డ్ ధరలు. నిన్న భారీగా తగ్గిన బంగారం ధరలు నేడు భారీగా పెరిగాయి. వంద, రెండు వందలు కాదు ఏకంగా తులం బంగారంపై రూ. 1050 పెరిగింది. ఒక్కరోజులోనే రూ. వెయ్యికి పైగా ధర పెరగడంతో గోల్డ్ లవర్స్ ఉసూరుమంటున్నారు. హైదరాబాద్ లో ఈరోజు 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ. 7,810, 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ. 8,520 వద్ద ట్రేడ్ అవుతోంది.హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారట్ల 10 గ్రాముల బంగారంపై ధర రూ. 1050 పెరగడంతో రూ. 78,100 వద్దకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1150 పెరిగడంతో రూ. 85,200 వద్ద అమ్ముడవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో 22 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 78,100 గా ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 85,200 వద్దకు చేరింది. హస్తినలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 78250 వద్ద ట్రేడ్ అవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 85350 వద్ద అమ్ముడవుతోంది.బంగారం ధరలు పరుగులు పెడుతుండగా వెండి ధరలు మాత్రం తగ్గాయి. నేడు కిలో వెండిపై ఏకంగా రూ. 1000 తగ్గింది. హైదరాబాద్ లో వెండి ధర గ్రాము రూ. 106, కిలో రూ. 1,06,000 వద్ద ట్రేడ్ అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. వెయ్యి తగ్గడంతో రూ. 98500 వద్ద అమ్ముడవుతోంది.



## ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం..

# ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు

తెలంగాణలో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. ఫిరాయింపు విషయంలో వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ అందులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ ఆధారంగా శాసన కార్యదర్శి నరసింహా చార్యులు మంగళవారం నోటీసులు పంపించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అసెంబ్లీ కార్యదర్శి ఈ నోటీసులు ఇచ్చారు. అయితే వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు కోరారు. 2024 మేలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయనకు తగిన ఆదేశాలివ్వాలని కోరుతూ హైకోర్టు,



సుప్రీంకోర్టుల్లో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవలే బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు.. తగిన సమయం అంటే ఎంత అంటూ ప్రశ్నించింది. నిర్దిష్ట సమయం చెప్పాలంటూ శాసనసభ కార్యదర్శిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రెటరీ నరసింహా చార్యులు నోటీసులు ఇచ్చారు.అయితే బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారిన ఏడుగురు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం సంజయ్‌కుమార్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. అనంతరం ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను, తాజాగా కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లను తెలంగాణ స్పీకర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ఆదేశించింది.